RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత






ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య వాసవి నూతన భవన ప్రారంభోత్సవంలో, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మండల ఆర్యవైశ్య నాయకులతో కలిసి యజ్ఞ హెూమం లో పాల్గొని పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ





మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడబిడ్డ ను ఆశీర్వదించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని ఆమె అన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా గ్రామస్థాయిలో సర్పంచ్ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో జడ్పీ చైర్మన్ వరకు ఎదిగితే రాజకీయ పార్టీలందరూ ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందన్నారు.పదవుల కోసం పాకులాడకుండా సమాజంలో గుర్తింపు జరిగే పనులు చేస్తే, సమాజం మనల్ని గుర్తిస్తుందన్నారు. గతంలో ఆర్యవైశ్యులు వ్యాపారం పైనే ఆధారపడి జీవించేవారని కాలక్రమమైన రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్యవైశ్య సమస్యలన్నిటిని ఏ ప్రాంతంలో వారికి ఏమి అవసరం అనేది వివరాలు సేకరించడం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఆర్యవైశ్యుల్లో ఉన్నా పేదవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కాల్వ సుజాత అన్నారు. రాష్ట్రం లో ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, నామినేటెడ్ పదవులు ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జిల్లా రాజేశ్వర్, మండల అధ్యక్షులు కొత్తపల్లి రాజయ్య, ప్రధాన కార్యదర్శి సిరిపురం రాజేశం, గౌరవ అధ్యక్షులు పిన్న ఉపేందర్, ముఖ్య సలహాదారు కొత్తపల్లి కాశీపతి, ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు జిల్లా సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాలరెడ్డి, ఆముదల మల్లారెడ్డి, బాలకిషన్, ఇజ్జగిరి రాములు ,మట్టి బాలరాజు ,ఏళ్ల చంద్రారెడ్డి,పులిగిల్ల కనకయ్య, సూత్రపు రామకృష్ణ, కొత్తపల్లి ప్రవీణ్, అఖిల్ మాల, కొండా హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి..

## - కేసిరెడ్డి పల్లి అంగన్వాడీ టీచర్, సిఐటియూ నాయకురాలు అంజూమ్..



బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రజా గొంతుక న్యూస్పోషణ్ ట్రాకర్ యాప్‌లో ఫేస్ క్యాప్చర్ ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని కేసిరెడ్డి పల్లి అంగన్వాడీ టీచర్, సిఐటియూ నాయకురాలు అంజూమ్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ సెంటర్ లో నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... నాణ్యమైన మొబైల్ ఫోన్లు, 5%స్త్ర% సేవలతో కూడిన ఇంటర్నెట్ కనెక్షన్లు అందించాలని, ఇతర కారణాలవల్ల రిజిస్టర్ కానీ అంగన్వాడి లబ్ధిదారులకు మ్యాన్యువల్ గా రేషన్ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓకే ఆన్లైన్ ఆప్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ తో సంబంధం లేకుండా లబ్ధిదారులకు నాణ్యమైన రేషన్ ను అందించాలని డిమాండ్ చేశారు

# అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రామచంద్రా పురం ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో రామచంద్రాపురం గ్రామం లో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరు ఎరిగింపు కార్యక్రమం దిగ్విజయం, నేటితో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామ సెంటర్ లో వేదిక నిర్మించి, కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 6 వ రోజు ఆగస్టు 21 న గురువారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం కొలువు ప్రాంగణం నుండి బయలుదేరి మెయిన్ వీధి నుండిగ్రామం లో వీధుల అన్నీ తిరిగి మరలా శ్రీ కృష్ణ కొలువు ప్రాంగణం వేదిక వద్ద కు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు ఊరు ఎరిగింపు అంగరంగ వైభవంగా జరిగింది.కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి ఇందూ జ్ఞాన వేదిక రామచంద్రాపురం ఉత్సవ నిర్వాహకులు కొన్నే ఉపేందర్, నాగలక్ష్మి, జనగామ అధ్యక్షుడు శ్రీనాథ్ భువనగిరి, దేవేంద్ర, చేర్యాల పంచక్షరి, రామరాజు, శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ, శంకర్, యాదగిరి, లతా , మాధవి, శాంతి కుమార్, రామరాజు, సూరజ్, యాదగిరి, శాంతికుమార్, సుకన్య, లత,జయమ్మ, ధనలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు

## పరిష్కారం... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రతి భూ సమస్యకు కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేదు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారంఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.వాటిలో 1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్2. భూ విస్తీర్ణ సవరణ3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్4. పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణ 5. పెండింగ్ మ్యూటేషన్ 6. పెండింగ్ సక్సేషన్7. నాలా 8. కోర్ట్ కేసు పిపిబి మరియు 9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# సమస్యలను పరిష్కరించండి బిజెపి పాపన్నపేట మండల అధ్యక్షుడు సంతోష్ చారి

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 21 ) గురువారం రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పాపన్నపేట మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రధాన సమస్యలను విన్నవిస్తూ తక్షణం వాటి పరిష్కారాల కొరకై ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి పాపన్నపేట స్థానిక ఎమ్మార్వో గారికి మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి గారి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలు రామతీర్థం బ్రిడ్జి రోడ్డు నిర్మాణం, ఏడుపాయలలో సైడ్ గ్రిల్స్ నిర్మాణం మరియు పారిశుద్ధ్యం, మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, కొత్తపల్లి వాగు బ్రిడ్జి కి ఇరువైపులా తారు రోడ్డు నిర్మాణం, చిత్రియాల నుండి నామాపూర్ మీదుగా పాపన్నపేట వరకు తారు రోడ్డు నిర్మాణం, వర్షాకాలం సందర్భంగా గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బావులను పూడ్చడం, ఎరువుల కేంద్రాలలో రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా కోసం చర్యలు తీసుకోవడం, మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో వీధిదీపాల పునరుద్ధరణ, మరమ్మత్తులు, గ్రామాలలో విరివిగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించడం, శానిటేషన్ అకాల వర్షాల కారణంగా మండలంలో మంజీర పరివాహ ప్రాంతంలో ముంపుకు గురైన పంట పొలాలకు తక్షణ నిధులు విడుదల చేయడం, లాంటి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు బి కొండ రాములు మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల నాగభూషణం లక్ష్మణరావు ఉపాధ్యక్షులు కోలల మల్లేశం బొక్కల భాగయ్య ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు వడ్లబాగేష్ గిరిజన మోర్చా అధ్యక్షులు ప్రకాష్ నాయక్ బిజెపి సీనియర్ నాయకులు నారాయణ శంకరయ్య సుధాకర్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





# కాంగ్రేస్ పార్టీ బీసీలకు ద్రోహం చేస్తున్నది : మండికారి బాలాజీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని హడావిడి చేస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ, దేశ అత్యున్నతమైన ఉప రాష్ట్రపతి పదవికి అగ్రవర్ణానికి చెందిన అభ్యర్థిని పోటీలో నిలబెట్టడం ద్వారా తమ బీసీ వ్యతిరేక ధోరణిని మరోసారి బయటపెట్టిందని ఓబీసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు మండికారి బాలాజీ తీవ్ర విమర్శలు గుప్పించారు. వివిధ బీసీ కులాలకు చెందిన ప్రతినిధులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ, బీజేపీ ఎన్డీఏ అభ్యర్థి బీసీ వర్గానికి చెందిన రాధాకృష్ణ గారి గెలుపు బీసీల ఆత్మగౌరవానికి ప్రతీక అవుతుందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల పేరుతో బీజేపీని బద్నాం చేస్తూ వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీ అభ్యర్థి బరిలోకి దిగితే మాత్రం నిస్సిగ్గుగా అగ్రవర్ణ అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. మొదటి నుంచి బీసీలకు ద్రోహం చేస్తూనే ఉన్నది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా తెలుగు ముదిరాజ్ రాష్ట్ర నాయకుడు మొక్తాల రేణయ్య మాట్లాడుతూ, కేంద్ర కేబినెట్‌లో 27 మంది బీసీ మంత్రులు పని చేస్తున్నారని గుర్తు చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కూడా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని నిలబెట్టి, బీజేపీ తమ చిత్తశుద్ధిని మరొక్కసారి రుజువు చేసుకున్నదని అన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్, గౌడ, నాయీ బ్రాహ్మణ, యాదవ్, రజక, విశ్వ బ్రాహ్మణ, ఆరె కటిక, బోయ, మేదరి సంఘాలకు చెందిన ప్రతినిధులు రంగినేని రవీందర్, సీతరాల శివచంద్ర, గోలి రేణయ్య, నరేష్, మహేశ్వరి, బోయ మధు, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెంసిఐ గా వెంకటప్పయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తాళ్లూరి వెంకటప్పయ్య ను నియమిస్తూ పోలీసు ఉన్నత అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సీఐగా ఉన్న బొడ్డు అశోక్ కుమార్ డిఎస్పీగా పదోన్నతి పొందడంతో ఆయన స్థానంలో వెంకటప్పయ్య ను దుమ్ముగూడెం సీఐగా నియమించారు. గతంలో దుమ్ముగూడెం ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సిఐ గా పదోన్నతి పొందారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 22 ఆగస్టు 2025

# వినాయక చవితి ని సమరస్యంగా నిర్వహించుకోవాలి. జిల్లా కలెక్టర్

**కామారెడ్డి.ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్**



జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు మరియు అన్ని మతాల పెద్దలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు.గురువారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాస్థాయి పీస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయని జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని ఉత్సవ నిర్వాహకులు, అన్ని మతాల ప్రజలు సోదర భావంతో మెలిగి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా వినాయక ప్రతిమలను ప్రతిష్టించే ముందు ప్రతిష్టించే స్థలానికి, మరియు నిమజ్జనానికి ఊరేగింపు తీసుకువెళ్లేందుకు రోడ్డుకు అనుకూలమైన సైజు విగ్రహాలను మాత్రమే ప్రతిష్టించాలని, రోడ్లను ఆక్రమించి వినాయక మండపం నిర్మించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సరైన స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని, ప్రతి మండపం వద్ద రక్షణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి వినాయక మండపానికి ఒకరు బాధ్యులుగా ఉండి ప్రభుత్వం నుండి సరైన అనుమతులను ముందస్తుగా తీసుకోవాలని, లౌడ్ స్పీకర్ల వినియోగం ప్రభుత్వ నిబంధనలో మేరకే జరగాలని, నిమజ్జన సమయంలో కూడా చిన్నపిల్లలు, మహిళల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం రోజు ఉదయం త్వరగా ఊరేగింపుగా వినాయకులను తీసుకుని వెళ్లాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే వినాయక మండపాలకు విద్యుత్ సరఫరా చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, వినాయక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లే సమయంలో విద్యుత్ వైర్లు తెలియకుండా లూజ్ వైర్లను సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాల వలన గుంతలమైన రోడ్లను మరమ్మత్తులు చేసి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి సులభంగా వెళ్లేలా చూడాలని, నిమజ్జనం స్థలాల వద్ద విద్యుత్, త్రాగునీరు, క్రేన్ల సౌకర్యం కల్పించాలని సనిటేషన్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ అధికారులను, ఇదేవిధంగా గ్రామపంచాయతీ స్థాయిలలో కూడా చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ మరియు కామారెడ్డి ఎల్లారెడ్డి ఆర్డీవోలు పోలీస్, రెవెన్యూ, ఫైర్, పంచాయతీ మున్సిపల్ అధికారుల సహకారంతో ఓవర్ ఆల్ గా పర్యవేక్షించాలని, ఇదే సమయంలో మిలాద్ ఉన్ నబి పండుగ కూడా వస్తుండడంతో పోలీస్ శాఖ వారు కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని, డివిజన్ మరియు మండల స్థాయి పీస్ కమిటీలను ఏర్పాటుచేసి సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ వినాయక చవితి అతి పెద్ద ఉత్సవం అని వినాయక చవితి ఉత్సవంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అందరు సహకరించి విజయవంతం చేయాలని అన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే ముందు పోలీస్ శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నిర్ణీత సమయం వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను గణేష్ మండపాల వద్ద ఉపయోగించాలని, ఫైర్ సేఫ్టీ కొరకు ప్రతి మండపం వద్ద అగ్నిమాపక పరికరంను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, అన్నదానం చేసేటప్పుడు ఎలాంటి తొక్కిస్లాలాట జరగకుండా ముందస్తు పోలీసులకు సమాచారం అందించాలని, వర్షాకాలం కాబట్టి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉంటది గణేష్ మండపాలకు విద్యుత్ కనెక్షన్లను అన్ని పునులచే మాత్రమే కనెక్షన్లు ఇప్పించాలని, డిజెలకు బదులుగా స్థానిక డప్పు కళాకారులకు ఉపాధి కల్పిస్తూ వారి సేవలను ఉపయోగించుకోవాలని, వినాయక చవితి మరియు మిలాద్-ఉన్-నబి పండుగలను శాంతియుత వాతావరణంలో వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ చందర్ నాయక్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు వీణ, పార్థసింహారెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గణేష్ మండప కమిటీ సభ్యులు, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## సమాజసేవ చేయాలని తపన ఉండాలి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, మునుగోడు): మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరికి సమాజసేవ చేయాలనే తపన ఉండాలని రాజగోపాల్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గట్టుప్పల్ లో పాఠశాల భవనాన్ని సరస్వతి శిశు మందిరు గురువారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పోరేట్ స్థాయిలో పాఠశాలను నిర్మించిన ఈడెం శ్రీనివాసును అభినందించారు .సేవ చేసేందుకు రూ:లు కోట్లు అవసరం లేదని సాయం చేయాలన్న తపన మనసు ఉండాలన్నారు. మునుగోడు నియోజకవర్గానికి ఎన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శం నియోజకవర్గం నా లక్ష్యమని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వరదలు వస్తే మై మరిపిస్తారు, తగ్గితే మొఖం చాటేస్తారు......

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ క్రిష్ణ. ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:గోదావరి పరివాహ ప్రాంత ప్రజల ముంపు కష్టాలు ప్రజా ప్రతినిధులకి, అధికారులుకి పట్టడం లేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అన్నారు. గురువారం ప్రగల్లపల్లి, సున్నం బట్టి ముంపు ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నీట మునిగిన క్రీడా ప్రాంగణాన్ని, అలాగే నీట మునిగిన బైరాలపాడు



సున్నంబట్టి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ బైరాయలపాడు సున్నం బట్టి కాశీనారం చిన్ననల్లబెల్లి కలుపుతా నిర్మిస్తానన్న రింగురోడ్డు గురించి ఎవరు పట్టించుకోవటం లేదని విమర్శించారు. గతంలో క్రీడా ప్రాంగణం నీటిలో మునిగిపోద్ది అని చెప్పిన అక్కడే కట్టడం పేరుకే తప్పించి ఉపయోగపడే విధంగా లేదని ఆయన అన్నారు. వరదలు వస్తే ప్రజా ప్రతినిధులు అధికారులు వచ్చి మైమరిపిస్తున్నారు, వరదలు తగ్గగానే మొఖం చాటేస్తున్నారని ఆయన విమర్శించారు. గోదావరి వరద తోపాటు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వల్ల వరద ముంపు మరింత పెరిగిందని వేరేచోట్ల ఇల్లు కట్టి ఇస్తామని ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ఇప్పిస్తామని గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు యానబోయిన వెంకట నరసయ్య, శాఖ కార్యదర్శి నల్లగొర్ల ప్రభాకర్, కుంచెం వెంకట నరసయ్య, సంతోష్, దుర్గయ్య, బంటు శ్రీను, కొండా క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు21) సూర్యాపేట: ఈనెల 24న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ లో గల పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ భవనంలో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలోపద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్, నిర్వాహకులు చలమల్ల వెంకటరమణ, మద్దూరి సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పద్మశాలి వధూవరులు, వారి కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని పరిచయం ఏర్పరచుకునేందుకు అద్భుతమైన అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ ఫీజు 300 రూపాయలని తెలిపారు. ఈ నెల 22లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వివాహ పరిచయ వేదిక కార్యక్రమం లిఈ నెల 24న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న వధూవరుల కుటుంబానికి భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు చలమల్ల వెంకటరమణ సెల్ నెంబర్ 9010144800, మద్దూరి సుధాకర్ సెల్ నెంబర్ 8074534928 ను సంప్రదించవచ్చని తెలిపారు.



## మహమ్మద్ ఇలియాజ్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం కామారెడ్డి. ప్రజగొంతుక. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మహమ్మద్ అలీ షబ్బీర్ గారి కుమారుడు మహమ్మద్ ఇలియాజ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9:00 లను ప్రారంభం కావడం జరుగుతుందని,రక్తదానం చేసిన రక్త దాతలకు హెల్మెట్ ను బహుమతిగా అందజేయడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయమని అడగడంతో వెంటనే స్పందించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మహమ్మద్ ఇలియాజ్ కి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,రెడ్ క్రాస్ ల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.తలసేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గంప ప్రసాద్,ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.



## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

నిరుపేద విద్యార్థులకు టై,బెల్టులు అందజేత. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్,సాల్విడ్ ప్రాథమిక పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ వారు పాల్గుణ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు టై,బెల్టులు అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు నిరుపేద విద్యార్థులకు టై,బిల్టులు అందజేయడం చాలా సంతోషమని కొనియాడారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థ శివవారిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు సేవా మార్గాన్ని ఎంచుకొని ముందుకు వచ్చి పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు చేయుతనందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ బృందం,పాఠశాల అధ్యాప బృందం, విద్యార్థులు ఉన్నారు.



## గద్వాలలో పడకేసిన పారిశుధ్యం.

కొన్నివార్డులకేపరిమితమైనమున్సిపల్సేవలు.వేదనగర్,కాలనీవాసుల ఆందోళన.
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

గద్వాలపురపాలకసంఘంపరిధిలోపలువార్డులలోచెత్తనిల్వలుపేరుకుపోతున్నాయి.చెత్తతరలింపులో తీవ్ర జాప్యం నెలకొంది.చెత్తకుప్పలపైపశువులు,పందులు స్వైర విహారం చేస్తున్నాయ నీ కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకివెళితేగద్వాల మున్సిపాలిటి 12వ వార్డు వేదనగర్ లో గత వారంరోజులనుంచి రోడ్లపై పేరుకపోయిన చెత్తనుపురపాలకసిబ్బంది తరలించడం లేదనిస్థానికులుఆరోపించారు. కార్మికులు,అధికారులకుఫోన్,చేయాల్సివస్తుందన్నారు.కార్మికులకొరతఅధికారుల పర్యవేక్షణ లోపంతోపలువార్డుల్లోని చెత్తసకాలంలోతరలించడంలేదన్నఆరోపణలు ఉన్నాయి. రోజు విడిచి రోజు ఆవాస ప్రాంతాల్లో చెత్త సేకరణ క్రమంగా జరగడంలేదు.వార్డులలోచెత్తపేరుకపోవడంతోదోమలు విపరీతంగా పెరిగిపోయాయనీకాలనీవాసులుఆందోళనవ్యక్తం చేస్తున్నారు.రాత్రిళ్లు కంటిమీదకునుకులేకుండా పోతుంది. ఇప్పటికైనా చెత్తాచెదారాన్ని తీసుకెళ్లడంతో పాటు సైడ్కాల్వలనుశుభ్రపరిచి, వీధి లైట్లు ఏర్పాటు చేయాలనికాలనీవాసులుడిమాండ్,చేస్తున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# డిల్లీలో జరిగిన 15. ఆగస్టు నాడు మహిళా సంఘాల సమాఖ్య. నాయకురాళ్లకు సన్మానం



ప్రజా గొంతిక కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్ ఆగస్టు 15 న ఢిల్లీలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కామారెడ్డి జిల్లా నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న ముగ్గురు మహిళా స్వయం సహాయక సంఘం ప్రతినిధులు లింగంపేట్ మరియు కామారెడ్డి మండలాల అధ్యక్షురాల్లు గడ్డం సులోచన గారు, గరిగే గోదావరి గారు మరియు బీర్కూరు మండలం నుండి బొందుగుల సవిత ఈ రోజు జిల్లా కలెక్టర్ లోని కలెక్టర్ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలువడం అయినది. వీరితో పాటు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి .. సురేందర్ మరియు అదనపు. విజయలక్ష్మి జిల్లా సమాఖ్య కార్యదర్శి రాజమణి గారు, తాడ్వాయి మండల సమాఖ్య అధ్యక్షురాలు పాల్గొనడం అయింది. ద్వారా అమలు అవుతున్న లక్ పతి దిది . అనే కేటగిరి క్రింద రాష్ట్రం నుండి (5) మహిళా సంఘ సభ్యులకు అవకాశం లబించగా ఇందులో (3) సభ్యులు కామారెడ్డి జిల్లా నుండి ఎంపిక కావడం అయినది. డిల్లి ప్రోగ్రాం కు హాజరైన మహిళా సంఘ సభ్యులు లింగంపేట్ మరియు కామారెడ్డి మండలాల అధ్యక్షురాల్లు గడ్డం సులోచన గారు, గరిగే గోదావరి గారు మరియు బీర్కూరు మండలం నుండి బొందుగుల సవిత గారు తమ డిల్లీ పర్యటన గురించి జిల్లా కలెక్టర్ గారికి వివరించారు. గౌరవ ప్రధానమంత్రి, గౌరవ రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు మరియు ఎందరో గొప్ప గొప్ప నాయకులు, ఉన్నతాధికారులు మరియు దేశ, విదేశాలనుండి వచ్చిన ఆతిథిల సమక్షంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడం తమ అదృష్టం అని అదేవిదంగా ఒకరోజు ముందు 14 ఆగస్టు సాయంత్రం కేంద్ర గ్రామీణాభివృద్ది శాఖా ఏర్పాటు చేసిన అధికారిక విందు కార్యక్రమం లో ముఖ్య ఆతిథి గా కేంద్ర గ్రామీణాభివృద్ది %ు% వ్యవసాయ శాఖా మంత్రి వర్యులు శ్రీ శివరాజ్ చౌహాన్ గారు పాల్గొని తమతో కలసి తమ అనుభవాలని పంచుకోవడం అయినది అని మరియు మహిళా సంఘ సభ్యులతో ఎంతో ఆప్యాయంగా పలుకరించి అందరిని అభినందించడం తాము జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని తాము మంత్రి శ్రీ శివరాజ్ చౌహాన్ గారికి రాఖి కట్టగా పెద్దమనసుతో అయన ఆశీర్వదించారని తెలిపారు. ఇట్టి అవకాశం తమకు కల్పించిన జిల్లా కలెక్టర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని డిల్లీ బృంద సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారిని సన్మానించడం అయినది. జిల్లా కలెక్టర్ గారు ఇట్టి డిల్లీ వెళ్ళిన (3) మహిళా సంఘ ప్రతినిధులను అభినదించి ఇకముందు కూడా తమ కృషి ని కొనసాగించాలని తమ తోటి మహిళా సంఘ సభ్యులలో స్పూర్తి నింపాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సురేందర్ , అదనపు . విజయలక్ష్మి మరియు .శ్రీనివాస్ పాల్గొనడం అయినది.

## ఎరువులకోసంఆందోళన చెందవద్దు

**ఏవో నాగ మాధురి**



ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగష్టు 21) యూరియా కోసం మండల రైతులు ఆందోళన చెందవద్దని పాపన్నపేట మండల వ్యవసాయ అధికారి నాగమాధురి పేర్కొన్నారు. ఎరువులు సరిపడ ఉన్నాయని,రైతులు తమ పంటలకు అవసరం మేరకు దశల వారీగా ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.

## ముస్తాబువవతున్న మున్నూరు కాపు సంఘం



రామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ కామారెడ్డి జిల్లా. రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామంలో మున్నూరు కాపు సంఘం పెద్ద సంఘం నూతనమూగ అందమైన కలర్స్ తో ఎంతో అందంగా. కుల సంఘాల సబ్యులు ఆధ్వర్యంలో. అధ్యక్షుడు తోట. బాలరాజు ఈ పని చేస్తున్నార్ మున్నూరు కాపుల ఐక్యత వర్ధిల్లలి

## గాగిళ్ళాపుర్ లో ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు.



(ప్రజా గొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్బీ21:: మద్దూరు న్యూస్::మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామంలో, మహంకాలమ్మ, మరియు మాతమ్మ, బొడ్రాయి, పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంట్లో నుంచి మహిళలు, యువతులు నెత్తిన బోనంతో అమ్మ వారి సన్నిధికి చేరుకున్నారు. బైండ్ల పూజారుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ళతో ఆటపాటలతో, గ్రామస్థులు ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లి బోనాలు సమర్పించారు. ఈ బోనాల వేడుకలో అన్న తమ్ముళ్ల అక్క చెల్లెలు గ్రామీణ కుటుంబ సభ్యుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల పండుగ వేడుకను విజయవంతం చేశారు.



## ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలి...

ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ట్రాఫిక్ అవగాహన ప్రతి ఒక్కరికి కల్పిస్తూ..డ్రంక్ అండ్ డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ కంపల్సరీ ప్రతి ఒక్కరికి ఉండాలి అన్నారు. ఈ విషయాన్నిఎందుకుచెప్తున్నాంఅంటే!.ప్రజల క్షేమం కొరకై రక్షకబడును డ్రంక్ అండ్ డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ ప్రతి మనిషికి గుండెకాయ లాంటిది అని ఆయన అన్నారు. అలాగే ప్రతి వ్యక్తి వాహనానికి ఇన్సూరెన్స్ కంపల్సరీ మనిషి బయటకు వస్తే ప్రతి మూమెంట్ పైన సురక్షితంగా ఇంటికి వెళ్లాలంటే తప్పకుండా అన్ని షరతులు వర్తిస్తాయని. ఎస్సై బాలచంద్రుడు వాహనదా రులను ఆయన అవగాహన ఈ ద్వారా చెప్పారు.



## నీ భక్తులను చల్లంగా చూడు తల్లి... బండ వేణు కురుమ

కోలాన్ గూడా గ్రామంలో.. కురుమ సంఘం అధ్యక్షుడు బండ వేణు ఆధ్వర్యంలో.. బోనాలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కొలన్ గుడా గ్రామంలో.. కురుమ సంఘం అధ్యక్షులు బండ వేణు మాట్లాడుతూ.... గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం జరిగింది పోచమ్మ తల్లి మరియు మార్గమ్మ తల్లికి బోనాలు ఘనంగా గ్రామ ప్రజలందరూ సమర్పించుకోవడం జరిగింది గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరూ పైన ఉండాలని కుర్మా సంఘం అధ్యక్షుడు బండ వేణు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. బండ రాజు. బండ మహేష్ రాసుల, శ్రీశైలం, గౌర బీరప్ప, శ్రీశైలం, శేకర్., శ్రీకాంత్ ,%ం% సోమ, రాజు, సోమ, జగన్, పోతురాజ్ ప్రశాంత్ గౌడ్, పోతురాజు శేకర్గోరికెళ్ళ బీరప్ప గౌడ్,గ్రామ పెద్దలు యువకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## తెలంగాణకు యూరియా అందించాలని కేంద్ర మంత్రి నడ్డాకు బీఆర్ఎస్ వినతి

ప్రజాగొంతుక /హైదరాబాద్ / ఆగష్టు, /21: తెలంగాణ రాష్ట్రానికి సరిపడ యూరియాను తక్షణమే సరఫరా చేయాలని, యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు తక్షణమే తొలగించాలని కోరుతూ.. కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖామంత్రి జేపీ నడ్డాను ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతలు కేఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర గార్లు..